

# 23న భూ సదస్సును జయప్రదం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వ్యవకాసం నాయకులు

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** ఈనెల 23వ తేదీన పలమనేరులో జరిగే భూసదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శుక్రవారం పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు. కార్యాక్రమంలో పాకాల సుబ్రహ్మణ్యం, రఘు, రాజప్ప, శంకర, వీరభద్ర, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, మంజునాథ పాల్గొన్నారు.

# రూ.700కోట్లతో ఆవులపల్లె రిజర్వాయర్

## పూర్తిస్థాయిలో రైతులకు, ప్రజలకు నష్టపరిహారం అందిస్తాం: మంత్రి పెద్దిరెడ్డి



రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

**ప్రజాశక్తి- సోమల:** మండలంలో ఆవులపల్లె వద్ద దాదాపు రూ.700కోట్లతో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ పనులను నాణ్యంగా వేగవంతంగా చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా రిజర్వాయర్ నిర్మాణం వలన భూములు, గ్రామాలు కోల్పోయే రైతులకు, ప్రజలకు నష్టపరహారం అందించే విషయంలో పూర్తిస్థాయిలో రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వం నుండి వారికి నష్టపరిహారం అందిస్తామని అన్నారు. మంత్రి వెంట రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి, వరదం వెంకటరమణ ఉన్నారు.

**తిరుమలకు బస్సును ప్రారంభించిన మంత్రి**

**పుంగనూరు:** పుంగనూరు నుంచి తిరుమలకు వెళ్లే నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. శుక్రవారం పుంగనూరు బస్టాండ్‌లో సప్తగిరి ఎక్స్ప్రెస్ సర్వీసులను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి రవాణా సమస్యలు లేకుండా ఉండే విధంగా ఆర్టీసీ సేవలు అందిస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా ఆర్టీసీ రవాణా మెరుగైన సౌకర్యాలు అందించాలన్నారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ సుధాకరయ్యా పుంగనూరు నుంచి తిరుమలకు ప్రస్తుతం ఆరు బస్సులతోపాటు అదనంగా మరో రెండు కొత్త ఎక్స్ప్రెస్ సర్వీసులు మంత్రిచే ప్రారంభించడం జరిగిందన్నారు. పుంగనూరు నుంచి తిరుమల వయా చౌడేపల్లి, సోమల, సదుం, కల్లూరు, పాకాల సప్తగిరి ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులను ఈరోజు నుండి ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, కలకడ మండలాలు పరిసర ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, మున్సిపల్ చైర్మన్ హలీంబాష, ఎంపిపి అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ముడా చైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవ్, జానపద నత్యకళా చైర్మన్ నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ నాగరాజు రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, వైఎస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జయరామిరెడ్డి, డిపిటిఒ జితేంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకులు కరీముల్లా, మల్లేశ్వర్, రెడ్డప్ప, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**వైయస్సార్సీపీకి తీరని లోటు : మంత్రి పెద్దిరెడ్డి**

**రొంపిచెర్ల:** పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న నాయకులు మతిచెందడం వైయస్సార్సీపీకి తీరని లోటని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన గురువారం రాత్రి మతి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు దేవలపల్లి కష్ణారెడ్డి, రెడ్డప్ప నాయుడు మతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మతుల కుటుంబాలకు తాను జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మతులను పరామర్శించిన వారిలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జెడ్పిటిసి రెడ్డిశ్వర్‌రెడ్డి, సర్పంచులు ఇబ్రహీంఖాన్, దేవలపల్లి నాగిరెడ్డి, అన్సర్ బాషా, వైయస్సార్సీపి నాయకులు చెంచురెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి సలీంబాష, సూర్యనారాయణరెడ్డి, సైఫుల్లాఖాన్, అమర్నాథ్‌రెడ్డి, చిన్ననాగరాజ, లక్ష్మయ్య, సీఐ ఆశీర్వాదం, ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.



తిరుమలకు బస్సును ప్రారంభిస్తున్న మంత్రి

# కేంద్ర మతోన్మాదపాలనను గద్దెదించాలి

## శిక్షణా తరగతుల్లో సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు పిలుపు




శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, జిల్లా కార్యాదర్శి వాడ గంగరాజు

**ప్రజాశక్తి- పలమనేరు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ విధానాలపై రెండు రోజులు పాటు పలమనేరు వాసవి కళ్యాణ మండపంలో సిపిఎం జిల్లా కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. మొదటి రోజు శుక్రవారం ప్రారంభించి క్లాసులకు గిరిధర్ గుప్తా ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రాష్ట్ర నాయకులు సుబ్బారావు, సిపిఎం జిల్లాకార్యదర్శి వాడ గంగరాజులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద, కార్పొరేట్ కూటమిగా ఉందని దీన్ని గద్దెదించేందుకు సిపిఎం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయని, ఇది శుభ పరిణామమని తెలిపారు. బీజేపీని ఓడించడమే ప్రజలు, ప్రతిపక్షాల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. దేశాన్ని, ప్రజలను, రాజ్యాంగాన్ని, ప్రజల బతుకు తెరువును కాపాడాలంటే బీజేపీని గద్దె నుంచి దించాలని పేర్కొన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్, ఆప్, వామపక్షాలు వేర్వేరు మార్గాల్లో సొంతంగా పోరాటాలు కొనసాగిస్తున్నాయని అన్నారు. 2024లో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగితే బిజెపి ఓడిపోతుందని పేర్కొన్నారు. దేశంలో ప్రతిపౌరుడు ఇబ్బందుల్లో ఉన్నాడనీ, ప్రజలు సమస్యలతో కొట్టిమిట్టాడుతున్నారని వివరించారు. మరోవైపు ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు రాజకీయంగా దుర్వినియోగ మవుతున్నాయని, దేశ పరిస్థితుల్లో మార్పు రావాలంటే, బీజేపీని ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని అన్నారు. రోడ్ల పేరు మారిస్తే బానిసత్వం, పేదరికం పోదని ఎద్దేవా చేశారు. రోడ్ల పేరు మార్చడం వల్ల ప్రజలకు ఉపయోగం లేదని, మానవ అభివృద్ధి సూచిక, ప్రజల జీవనప్రమాణల్లో భారత్ పరిస్థితి దిగజారిందని ఎద్దేవా చేశారు. బీజేపీకి దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడానికి ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులు అమ్మడం, వ్యవసాయ నల్లచట్టాలను తీసుకురావడం, నూతన విద్యావిధానాన్ని అమలు చేయడం, కార్మిక చట్టం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన విధానాలను రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలపై భారాల మోపుతున్నదన్నారు. ఈ విధానాలపై విస్తతంగా ప్రచారం చేయాలని సిపిఎం పిలుపునిస్తున్నదని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సురేంద్రన్, ఓబుల రాజు, భువనేశ్వరి, చిరంజీవమ్మ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, పార్టీ సభ్యులు వరలక్ష్మి, బాలసుబ్రమణ్యం, రాజేష్, శంకర్, జయంతి, రాజా, హైదర్ బాషా, జ్యోతి పాల్గొన్నారు.



తరగతులకు హాజరైన ప్రతినిధులు

# పంట పొలాలపై గజదాడులు

**ఆందోళనలో రైతన్నలు**



ఏనుల దాడిలో ధ్వంసం అయిన అరటి చెట్లు

**ప్రజాశక్తి- సోమల:** మండలంలోని ఆవులపల్లె, 81 చిన్నఉప్పరపల్లి పంచాయతీలలోని పలు అటవీ సమీప పంట పొలాలపై ఏనుగుల దాడులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం అర్ధరాత్రి చెరకు, మామిడి, సపోటా, అరటి పంటలపై దాడులు చేసి మామిడి కొమ్మలను విరిచి, చెరకు తోటలను ధ్వంసం చేశాయి. అలాగే కొబ్బరి చెట్లను కూడా ఏనుగుల గుంపు విరిచివేశాయి. రెండు పంచాయతీలలో ఆరుగురు రైతులకు చెందిన పంట పొలాలపై ఏనుగులు దాడి చేసి లక్షల రూపాయల నష్టాన్ని కలిగించినట్లు రైతులు అటవీ శాఖ అధికారులకు రెవెన్యూ వారికి ఫిర్యాదు చేశారు. ఏనుగుల దాడి నుండి తమను తమ పంట పొలాలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

# ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు విడుదల: డిపిఓ



**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు సంబంధించి రెండవవిడత 18 పంచాయతీలకు కోటి రూపాయలు నిధులు మంజూరు అయినట్లుగా జిల్లా పంచాయతీ అధికారిని లక్ష్మి తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం 135 కోట్ల రూపాయలు 2021 ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎంపికైన సర్పంచులకు సంబంధించి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత రెండో విడతలో మరో ఎనిమిది కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఇందులో చిత్తూరు జిల్లాకు సంబంధించి కోటి రూపాయలు కమిషనర్ కోన శశిధర్ విడుదల చేశారు. బంగారుపాళ్యం గ్రామానికి రూ.15 లక్షలు, బంగారుపాళ్యం మండలంలో తిమ్మాజిపల్లి, మొగిలి వెంకటగిరి గ్రామాలకు సంబంధించి 5లక్షల రూపాయలు, వెదురుకుప్పం మండలంలో అగ్గిచేనుపల్లి, సంతబయలు, టీకేఎం పురం, యనమలమంద గ్రామాలకు రూ.5లక్షల చొప్పున, తవణంపల్లిలో మాధవరం, ఎగువ తడకర, దిగువమాగం, ఈచనేరి, మైనం గుండ్లపల్లి, తొడతర గ్రామాలకు, గంగాధర నెల్లూరు మండలంలో అగరమంగళం, ఎల్లాపల్లిలకు రూ.లక్షలు ఐరాల మండలంలోని 45, కొత్తపల్లి, మద్దిపట్లపల్లి, విజయపురం మండలంలోని విజయపురం గ్రామాలకు మొత్తం కోటి రూపాయలు ప్రభుత్వం విడుదల చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారిని తెలిపారు.

# వేగంగా పురపాలక కార్యక్రమాలు

**సీడీఎంఏ ప్రవీణ్ కుమార్**

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** నగర, పురపాలక సంఘాల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రవీణ్ కుమార్ నగర, పురపాలక కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుంచి ఆయన వీడియో సమావేశం ద్వారా కమిషనర్లు, ఇతర నగరపాలక అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్, ప్లాస్టిక్‌నిషేధం, రీసర్వే, రోడ్ల మరమ్మతులు అంశాలపై కమిషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశానికి చిత్తూరు నగరపాలక కార్యాలయం నుంచి నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ, నగరపాలక అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక పరిధిలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు, తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుం విధిస్తున్నట్లు చెప్పారు. జనవరి 26వ తేదీ నుంచి ప్లాస్టిక్‌ఫ్లెక్సీల నిషేధంపై తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తామన్నారు. రీసర్వే కార్యక్రమం కొనసాగుతుందని, ఇప్పటికే 50వార్డుల పరిధిలో గ్రామసభలు పూర్తిచేశామని, కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. రోడ్ల మరమ్మతులు, టాక్స్ కలెక్షన్ పురోగతి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా రీసర్వే పక్కగా చేపట్టాలని, క్లాప్ యూజర్ ఛార్జీల వసుల్ల శాతం పెంచాలని సీడీఎంఏ నగరపాలక అధికారులను ఆదేశించారు. రోడ్ల మరమ్మత్తులు పనులు వేగంగా పూర్తిచేయించాలన్నారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మీ, ఏసీపీ రామకష్ణుడు, అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# యువతే దేశ భవిష్యత్ : మంత్రి రోజా

**ప్రజాశక్తి- నగరి:** యువత శక్తికి ప్రతిరూపమని పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక మరియు యువజన అభివృద్ధిశాఖ మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా మంత్రి రోజా మాట్లాడారు. నేడు ఇండియా, యంగ్ ఇండియాగా మారిందని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తెలిపారు. యువత ఆత్మవిశ్వాసంతో జీవితగమ్యాన్ని సాధించడానికి నిరంతరం కషి చేయాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక ఆకాంక్షలను నెరవేర్చి వారి కళ్ళల్లో సంతోషాన్ని చూడాలని సూచించారు. యువత అనుకుంటే చరిత్రలు సష్టిస్తారని, తలరాతలు మారిపోతాయాయని, ప్రభుత్వాలు కూలిపోతాయని, నిర్భయచట్టం రావడానికి యువతే కారణమని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడానికి కూడా యువత ఉద్యమాలే కారణమన్నారు. భవిష్యత్తుపై సరైన నిర్ణయాలు తీసుకునేది డిగ్రీ కళాశాల నుంచి మొదలవుతుందని తెలిపారు. నగరి నియోజకవర్గం, కళాశాల అభివద్ధికి తమ వంతు కషి చేస్తూనే ఉంటానని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యలో అనేక మార్పులు వచ్చాయని కమ్యూనిటీ సర్వీసెస్ ప్రాజెక్టు లో ఇంటర్న్షిటీ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలియజేశారు. నగరి మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, ఎంపిపి భార్గవి భాస్కర్, వైస్ ఎంపీపీ కన్నెప్పన్, ఎంపీడీవో చంద్ర మౌళి, సీఐ శ్రీనివాసంతి పాల్గొన్నారు.




విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న మంత్రి రోజా

# రెండు పంచాయతీల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



దళితవాడలో అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్

**ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు:** గంగాధర నెల్లూరు, కలిజవేడు పంచాయతీల్లో కలెక్టర్ ఎం.హరినారాయణన్ శుక్రవారం సాయంత్రం ఆకస్మిక పర్యటనలు చేశారు. గంగాధర నెల్లూరు పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న లేఅవుట్‌ను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హైస్కూల్‌ని తనిఖీ చేసి విద్యార్థుల నుంచి పాఠ్యాంశాలపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే కలిజవేడు పంచాయతీ పరిధిలోని వెంకటాపురం దళితవాడలో అంగన్వాడి కేంద్రం, కలిజవేడు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్పంచ్ నీలావతి తమ పంచాయతీ పరిధిలో వెంకటాపురం రోడ్డు, బొమ్మవారిపల్లి రోడ్డు మరమ్మతులకు గురి అయ్యాయని నిరంతరం వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బనాథన్, సీడీపీవో వినతశ్రీ, రాష్ట్ర గ్రీన్ బ్యూటీ ఫికేషన్ డైరెక్టర్ గుణారెడ్డి, వైఎస్సార్టీయుసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సుబ్రమణ్యం రెడ్డి, కలిజవేడు సర్పంచ్ నీలావతి, వైస్‌ఎంపీపీ హరిబాబు, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.



కలిజవేడు సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ



పరీక్షలపై అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ రాలపరీక్ష జరుగుతుందని జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీస్ గెస్టహౌస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్, సెంటర్స్ చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్షా కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా అంశాలు, ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 33 సెంటర్లలో 12,196 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వీరిలో 9,719 పురుషులు, 2,477 మహిళలు ఉన్నారన్నారు. ఉదయం 9 గంటల నుండి రాత పరీక్ష రాసే సెంటర్లకు అభ్యర్థులను అనుమతీస్తామని తెలిపారు. ఉదయం 10 గంటలకి ఒక నిమిషం దాటినా అభ్యర్థులను రాతపరీక్షకు అనుమతించరని, అభ్యర్థులు ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలను మొత్తం 452 మంది పోలీసులతో చేపడుతున్నామన్నారు. పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్లతో పకడ్బందీ చర్యలతో పాటు ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాలని, రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్‌టికెట్‌లో సూచించే నియమ నిబంధనలు పాటించాలన్నారు. మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచ్, బ్లూటూత్ తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ పరీక్ష హాల్లోకి అనుమతించరని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ షాపులు మూసి వేయబడునని, 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధమని, 100 మీటర్ల పరిధి వరకు ఎటువంటి వాహనాలను పార్కింగ్ చేయరాదని పేర్కొన్నారు. పరీక్ష సజావుగా జరిగేందుకు పర్యవేక్షణకు అడిషనల్ ఎస్పీ (పరిపాలన) నోడల్ ఆఫీసర్ పి.జగదీష్, వివిధ పరీక్షా కేంద్రాలలో డిఎస్పీలు, ఇన్స్పెక్టర్ ర్యాంకు అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు



పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న నగర మేయర్

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్టచర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని పురస్కరించుకొని 39వ వార్డు పరిధిలో వైద్యఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులతో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా డెంగీ జ్వరాల నివారణపై వార్డులో ప్రజలకు అవగాహన కల్పించారు. గహాల్లో, ఇంటి పరిసరాల్లో నిల్వ నీటి కారణంగా దోమలు పెరిగి విషజ్వరాలు ప్రబలుతున్నాయని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తమై నిల్వ నీరు లేకుండా చూడాలన్నారు. నీటిని నిల్వచేసే పాత్రలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని డ్రైడే పాటించాలన్నారు. అధికారులతో కలిసి పలు గహాలను పరిశీలించారు. డెంగీ నియంత్రణ కోసం రూపొందించిన అవగాహన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

# వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** శరీరంలోని అన్ని ఇంద్రియాల కన్నా కళ్లు అత్యంత ప్రధానమైనవని, వాటిని అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా రవాణా అధికారి బసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం రవాణాశాఖ కార్యాలయంలో వివిధ రకాలైన వాహనాల యజమానులకు కంటిపరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు అందించారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నేడు వివిధ వాహనాల డ్రైవర్లకు కంటిపరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా రవాణాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో వేలాది వాహనాలు ఉన్నాయని, తెల్లవారు జామున ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అందుకు కారణం నిద్ర తక్కువ కావడమే అని, కావలసినంత మేరకు నిద్రపోయి తర్వాత వాహనంలో ప్రయాణిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగే అవకాశం ఉందని అన్నారు. ఇటీవల కాలంలో మంచు పెరగడంతో ప్రయాణించడం ప్రమాదాలకు కారణమవుతోందని అన్నారు. ప్రతి ఆరునెలలకు వాహనాలను డ్రైవింగ్ చేసే డ్రైవర్లు, 40సంవత్సరాలు పైబడిన వారు కంటిపరీక్షలు చేయించుకుంటూ ఉండాలన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మధుసూదన్, రాజేశ్వరరావు, మురళి, వాసుదేవరెడ్డి, శివకుమార్, ఇస్మాయిల్ ఖాన్, శ్వేత, గాయత్రి, తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్‌కు సంబంధించిన వైద్యులు వివిధ రకాల కంటిచికిత్సలు నిర్వహించి మందులు సరఫరా చేశారు.



రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి వైద్యశిబిరం

# సచివాలయంలో తహాశీల్దార్ తనిఖీలు

**ప్రజాశక్తి- సోమల:** సోమల మండలం ఇరికిపెంట సచివాలయాన్ని తహాశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి పలు సూచనలను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మేనక, ఆర్ఐ ప్రకాష్ బాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 23 నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తిరుపతి వారు ఏపీ సీఎం కప్పు డిస్ట్రిక్ట్ లెవెల్ క్రీడలు జరుపుటకు నిర్ణయించారని జిల్లా క్రీడల అధికారి మురళీకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ పోటీల ఎంపికలు చిత్తూరు, తిరుపతిలలో 23, 25 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత వయస్సు 17 సంవత్సరాల్లో నిండిన మెన్ అండ్ ఉమెన్ వారికి తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో నిర్వహించబడ్తాయని తెలిపారు. ఆ క్రీడలు ఈనెల 23వ తేదీ ఉదయం 8గంటలకు ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం తిరుపతిలో 1.అథ్లెటిక్స్ 2.హ్యాండ్ బాల్ 3.బాల్ బ్యాడ్మింటన్ నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ తిరుపతిలో 1.బాక్సింగ్ 2.టెన్నిస్ 3.బ్యాడ్మింటన్ 4.టేబుల్ టెన్నిస్, అలాగే ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్లో 1. హాకీ 2.ఫుట్ బాల్ క్రీడలు తిరుపతి జిల్లాలో జరుగుతున్నాయని తెలిపారు. 25వ తేదీ డిఎస్ఎ స్టేడియం చిత్తూరు మెసానికల్ గ్రౌండ్లో 1.ఖోఖో 2.కబడ్డీ 3.బాస్కెట్ బాల్ 4.వాలీబాల్ 5.వెయిట్ లిఫ్టింగ్ క్రీడలను జిల్లా స్థాయిలో జరుగుతాయి. ఆసక్తి గల ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫోటోలు తీసుకొని ఆయా క్రీడలకు సంబంధించి ఉదయం 8గంటలకు పై తెలిపిన ప్రదేశాల్లో హాజరుకావాలని కోరారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొనే అర్హత ఉంటుందని, ఫిబ్రవరి చివరి వారంలో తిరుపతిలో జరుగును అని తెలియజేశారు.

## అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



**ప్రజాశక్తి- యాదమరి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అంటువ్యాధుల నుంచి బయటపడతారని యాదమరి కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరిమాకులపల్లి గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అంటువ్యాధులు దరిచేరవన్నారు. దోమలవలనే డెంగీ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతక జ్వరాల భారిన పడడం జరుగుతున్నదన్నారు. దోమలు వృద్ధికాకుండా కట్టుదిట్ట చర్యలు చేపడితే జులాంటి జ్వరాలు వ్యాపించవని సిహెచ్ఓ అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రియకుమారి, ఆశా కార్యకర్త భువనేశ్వరి, గ్రామస్తులు ఉన్నారు.

## క్రీడా దుస్తులు వితరణ



**ప్రజాశక్తి- పెద్దపంజాణి:** మండలంలోని నిడిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అండర్- 17 క్రీడాకారులకు స్థానిక నాయకులు అంజప్ప తనయుడు పవన్సాయి శుక్రవారం పాఠశాల అవరణంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్థానిక నాయకులు అంజప్ప పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛందంగా ఎన్నో రకాలుగా చేయూతనందించారని అన్నారు. ఇప్పుడు వారి తనయులు పవన్ సాయి రాష్ట్రస్థాయిలో వాలీబాల్ పోటీల్లో పాల్గొనబోతున్న చిత్తూరు జిల్లా బాలురు, బాలికల జట్టుకు క్రీడాదుస్తులు వితరణ చేయడం సంతోష తగ్గ విషయమని అన్నారు. విద్యార్థులు ఆటలు పోటీల్లో లేక చదువుకోవాలని ఉన్న తోడ్పాటు అందించని తల్లిదండ్రుల పిల్లలకు వారికి అవసరమైన సాయం చేసేందుకు కషిచేస్తామని పవన్ సాయి తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నౌషాద్ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

**ప్రజాశక్తి- పలమనేరు:** మండలంలోని అన్ని పాఠశాలల్లో 95శాతం కంటే ఎక్కవ శాతం విద్యార్థులు పాఠశాలకు హాజరు అయ్యేలా చూడాలని మండల విద్యాశాఖ అధికారిని లీలారాణి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట, లక్ష్మీనగర్లోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఎస్ఏ 1 పరీక్ష మూల్యాంకణము, నాడు- నేడు పనులను మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉదయం 10.30గంటల లోపు పిల్లల హాజరు స్టూడెంట్స్ యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. అలాగే ఎండిఎం రికార్డులు, రిజిస్టర్లను అప్డేట్ చేసి ఉంచుకోవాలని సూచించారు. నిర్ధారిత మెనూను ఖచ్చితంగా అమలు చేయవలనీ ఆదేశించారు. సమ్మేటివ్ అసెస్మెంట్ జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి ఏరకమైన తప్పులు, దిద్దుబాటు లేకుండా పూర్తిచేసి మార్కులు ఆన్లైన్లో అప్లోడ్ చేయవలెనని తెలిపారు. అనంతరం ఎస్ఏ-1 ప్రోగ్రాస్ కార్డులను విద్యార్థులకు అందజేసి తల్లిదండ్రులకు చూపించి సంతకం చేసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులందరి వద్ద పాఠ్యప్రణాళికలు, డైరీలు తరగతిగదిలో బోధన సమయంలో ఉండాలన్నారు.

## టిడిపి కార్యకర్తల దౌర్జన్యం పై ఫిర్యాదు

**ప్రజాశక్తి- రొంపిచెర్ల:** మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకుల దౌర్జన్యాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని పలువురు వైయస్సార్సీపీ కార్యకర్తలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దష్టికి తీసుకొచ్చారు. రొంపిచెర్లలో 14రోజుల క్రితం బ్యానర్లు చింపివేసి మళ్లీ మాపై దాడి చేశారని చెప్పారు. నేడు శ్రీరాముల గుడిఉత్సవాల సందర్భంగా ఆలయంలో వైయస్సార్సిపి కార్యకర్తలు పూజలు చెయ్యరాదని దాడులు చేసి టిడిపి కార్యకర్తలు కొడుతున్నారని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు విలపించారు. దీంతో మంత్రి కార్యకర్తలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ఎవరు టిడిపి నాయకుల దాడులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. టిడిపి కార్యకర్తలు రెచ్చగొట్టి దాడులకు దిగుతున్నారని కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలన్నారు. టిడిపి కార్యకర్తలు తమ ధోరణి మార్చుకోకపోతే అదే రీతిలో సమాధానం చెప్తామని మంత్రి పెద్దిరెడ్డి హెచ్చరించారు.

## చంద్రబాబును కలిసిన గురునాథం

**ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం:** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునిమంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన మండల టిడిపి తెలుగు యువత కార్యదర్శి గురునాథం మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభివద్ధికి తన వంతు శక్తి వంచన లేకుండా కషి చేస్తానని అన్నారు. వీరి వెంట గుణశేఖర్ సతీష్ స్టాలిన్ తదితరులు ఉన్నారు.

# అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

**ప్రజాశక్తి- పలమనేరు:** జనవరి 18 నుంచి 24వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల నేపథ్యంలో ప్రతిఒక్కరికీ రహదారి భద్రతపై కనీస అవగాహన అవసరమని పలమనేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మోటార్ వెహికల్ తనిఖీ కార్యాలయంలోనూ, రవాణా తనిఖీ కేంద్ర కార్యాలయంలో రహదారి భద్రతపై ప్రభుత్వ ప్రైవేట్ డ్రైవర్లతోనూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారి పంచి పెట్టారు. కార్యక్రమంలో మోటార్ వాహనముల తనిఖీ అధికారులు ఆంజనేయ ప్రసాద్, ఎంజెసి భూషణ్రెడ్డి, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు దీపిక, హరికిషోర్, గంగవరం సిఐ అశోక్కుమార్, ఎస్సైలు నాగరాజు, సుధాకర్రెడ్డిలు పాల్గొన్నారు.




**నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు**


**ప్రజాశక్తి- గంగవరం:** కళాశాలల వాహనాల డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే ఆరు నెలల పాటు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని మోటార్ వాహన అధికారి మధుసూదన్ డ్రైవర్లను హెచ్చరించారు. 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల దినం సందర్భంగా స్థానిక కార్యాలయంలో శుక్రవారం అన్ని కళాశాలలు, పాఠశాలల వాహనాలు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు చిన్న ప్రమాదం జరిగినా అది డ్రైవర్లకే సంబంధం ఉంటుందని, డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ సీట్బెల్టు ధరించాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడడం గుట్కా లాంటివి వేయడం చేయరాదని దీనివలన వాహనం వెనుక ప్రయాణిస్తున్న వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు వాహనాల మరమ్మతులను గుర్తించి యాజమాన్యం దష్టికి తీసుకువెళ్లి వెంటనే మరమ్మతులు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో గంగవరం సిఐ అశోక్ కుమార్, ఎస్సై సుధాకర్ రెడ్డి, పలమనేరు ఎస్సై నాగరాజు, డ్రైవర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి



**ప్రజాశక్తి- యాదమరి:** జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పథకం కింద పనికల్పించాలని చిత్తూరు క్లస్టర్ ఏపీడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని దాసరపల్లిలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడుతూ వేతనాలు సక్రమంగా అందుతున్నాయా, కూలీ గిట్టుబాటు అవుతుందా అని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉపాధి కూలీల సంఖ్య చాలా తక్కువగా ఉందని కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. జాబుకార్డు కలిగిన ప్రతిఒక్క కుటుంబానికి ఉపాధి పథకంలో పనులు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. 2023, 24 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయరైతులను గుర్తించి వారికి అవసరమైన పనులు అంచనాలు తయారు చేయాలన్నారు. మండలంలో ఈఆర్థిక సంవత్సరం ఉపాధి పనులు గుర్తించి అంచనాలు వేయడంలో వెనుకబడి ఉన్నారని క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవసరమైన పనులు గుర్తించాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కూలీలకు అవగాహన కల్పించి వారికి పనులు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లలు, టెక్నికల్ అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. జనవరి ఒకటో తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రోజుకు రెండుసార్లు ఉపాధి కూలీల పనులు చేస్తున్న ఫోటోలను అప్లోడ్ చేస్తేనే ఆరోజు కూలీ వేతనం బిల్లులు నమోదవుతుందని తెలిపారు. కూలీల హాజరును ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కవిత, ఈసీ రమ్య, టెక్నికల్ అసిస్టెంట్లు మధు, మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి- పెద్దపంజాణి:** ఉపాధి హామీ చట్టంలో పనిచేసే వేతనదారులను పెంచి వారికి పని కల్పిండంలో జిల్లాలో పెద్దపంజాణి మండలం ముందు వరుసలో ఉంచేందుకు ఉపాధి హామీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ అభివద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఎంపిడిఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు వారి పరిధిలో ఉన్న వేతనదారులతో మాట్లాడి ఉపాధి డిమాండ్ పెంచి అందరూ పనికి వచ్చే విధంగా చర్య తీసుకోవాలని సూచించారు. రోజుకి 3090 పని దినాలు, నెలకు 30500 పనిదినాలు లక్ష్యంగా మేట్ల సహాయంతో ఉపాధి హామీ చట్టం అమలు చేయాలన్నారు. జిల్లాలో వేతనదారులకు పని కల్పించడానికి అవకాశం ఉన్న మండలాలో పెద్దపంజాణి మండలం ముందువరసలో ఉందని సిబ్బంది అలసత్వం వలన వేతనదారుల హక్కులకు భంగం కలగకూడదని సూచించారు. వేతనదారుల ఆధార్ అనుసందానం సత్వరమే పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి శుక్రువారం క్షేత్రసహాయకులు వేతనదారులతో రోజ్గార్ సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలు నమోదు చేసి పరిష్కరించాలని సూచించారు. ఈసమావేశంలో ఏపిఓ రెడ్డెమ్మ, సాంకేతిక సహాయకులు తదితరులు, పాల్గొన్నారు.




## నాణ్యతలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**ప్రజాశక్తి- కార్వేటినగరం:** నీటినాణ్యతలో నిబంధనలు ఉల్లంఘించినట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఈశ్వర్రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డీజీ శంకభత్ర భాగ్చి వారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కేఆర్ మినరల్ వాటర్ ప్లాంట్, అలాగే ఆర్వో ప్లాంట్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్లు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. తనిఖీలలో యజమానులకు లైసెన్సులున్నాయ లేదా అన్న విషయంపై క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే నీటినాణ్యత. పరిశుభ్రతపై కూడా పరిశీలించడం జరిగిందన్నారు.



## మత్తు పదార్థాలపై అవగాహన

**ప్రజాశక్తి- కార్వేటినగరం:** మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని కార్వేటినగరం ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగరాజు తెలిపారు. కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తుపదార్థాల వాడకం, వాటి వలన కలిగే నష్టాలపై ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు, కార్వేటినగరం ఎస్ఐ దస్తగిరి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తుకు బానిసలైతే జీవితాలు నాశనం అవుతుందని, విద్యార్థులకు ఎవరైన మత్తు పదార్థాలు అమ్మకాలు, కొనగోలు చేస్తుంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, 14500 నెంబర్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చేవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డిలు విద్యార్థుల చేత మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటు పడుతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మణిగండన్, నర్మదా, విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ



**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి :** మండల పరిధిలోని తీర్థం పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిశుభ్రత పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మంచినీటి సరఫరా, ఆరోగ్య సమస్యల గురించి ప్రజలతో చర్చించారు. ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మారకద్రవ్యాల వాడకం వద్దు

**సోమల:** మండల కేంద్రమైన సోమలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మారకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జయరాం, అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంగంవారిపల్లిలో ఆరోగ్య సేవలు



**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** మండల పరిధిలోని వేంగంవారిపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి పోషకాహారంపై అవగాహన కల్పించారు. స్థానికఅంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి గర్భిణుల్లో రక్తహీనత నివారణకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు చేతులు శుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి వివరించి వారి చేత చేతులు కడిగించారు. పిల్లలకు వ్యాధి నిరోధ టీకాలు తప్పక వేయించాలని, అంటువ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రైడేగా పాటించాలన్నారు. ఆమె వెంట సిబ్బంది ఇన్నా, సుజాత ఉన్నారు.

## ఇదేమి ఖర్మ మన పంచాయతీకి..!



**ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం :** టీడీపీ పార్టీ గ్రామీణ స్థాయిలో ప్రజాసమస్యలు తెలుసుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని జిఎంఆర్ పురం గ్రామంలో శుక్రవారం నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి.. ఇదేమి కర్మ మన పంచాయతీకి కార్యక్రమాన్ని జిఎంఆర్ పురం పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వంలో ప్రజలను బాధించే అంశాలు నిరుద్యోగ సమస్య, నిత్యవసర సరుకుల ధరల పెంపు, ఇసుక మాఫియా, తాగునీటి సమస్య, కల్తీ మద్యం, మహిళా భద్రత, విద్యుత్ సమస్య, గిట్టుబాటు ధర, రోడ్ల దుస్థితి వంటి అంశాలపై మహిళల నుంచి అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొన్న దామోదర్, గుండయ్య , కేయం.రవి, నిరంజన్రెడ్డి, హేమాద్రి యాదవ్, కుప్పయ్య, రామిరెడ్డి, నోమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కువైట్లో రొంపిచెర్ల వాసి మృతి



**ప్రజాశక్తి- రొంపిచెర్ల:** రొంపిచెర్ల గ్రామపంచాయతీ కొలిమిదికి చెందిన బాదుల్లా సాహెబ్ (47) బతుకుతెరువు కోసం ఐదు సంవత్సరాల క్రితం భార్యతో కలసి కువైట్కు వెళ్లారు. బాదుల్లా భార్య 30రోజుల క్రితం స్వగ్రామం రొంపిచెర్లకు వచ్చింది. బాదుల్లా సాహెబ్ ఫిబ్రవరి నెలలో ఇంటికి వస్తానని భార్య, పిల్లలకు చెప్పారు. అయితే గురువారం సాయంత్రం టైలరింగ్ పనిచేస్తుండగా గుండెపోటు రావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మతి చెందారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తమకు దిక్కు ఎవరని బోరున విలపించారు. కువైట్ నుండి మతదేహాన్ని రొంపిచెర్లకు తీసుకొని వచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. బతుకుతెరువు కోసం వెళ్లి అక్కడ ప్రాణాలు వదిలిన బాదుల్లా సాహెబ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

**అదుపుతప్పి రాయిని ఢీకొన్న కారు**

## ఒకరు మృతి.. మరొకరికి గాయాలు



**ప్రజాశక్తి- కార్వేటినగరం:** కారు అదుపు తప్పి బండరాయిని ఢీకొనడంతో ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన కార్వేటినగరం సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ దస్తగిరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి రూరల్ ముత్యాలరెడ్డిపల్లికి చెందిన మురళీ కష్ణారెడ్డి కుమారుడు కె.భానుచంద్ (21), తిరుపతి వైకుంఠాపురానికి చెందిన సురేంద్రరెడ్డి కుమారుడు డి.హర్ష ఇద్దరూ కలసి కారులో పచ్చికాపల్లం మీదుగా కార్వేటినగరానికి సొంతపనుల నిమిత్తం కారులో వస్తూ కార్వేటినగరం సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద అదుపు తప్పి రోడ్డు సమీపంలోని గుట్ట వైపు దూసుకెళ్లి పెద్ద బండ రాయిని ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న భానుచంద్, హర్షలు కారు కిటికీల నుంచి తారు రోడ్డుపై పడటంతో కారు నడుపుతున్న బానుచంద్ అక్కడికక్కడే మృతి చెందారు. హర్షకు తీవ్రగాయాలు కావడంతో చికిత్సనిమిత్తం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి 108వాహనం ద్వారా తరలించినట్లు పేర్కొన్నారు. మతిచెందిన బానుచంద్ మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. కారులో ప్రయాణిస్తున్న వారు సీటుబెల్టు పెట్టుకోక పోవడంతోనే కారు నుంచి బయటపడి బానుచంద్ మతిచెందాడని, అలాగే హర్షకు గాయాలయ్యాని తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలకు సమాచారం అందించామన్నారు.

## తప్పులు లేకుండా ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ల స్థానానికి ఓటు నమోదుకు సంబంధించి ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న డూప్లికేషన్ దెలిషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆన్లైన్ విధానంలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని ఆధార్ కార్డులను సరిచూసి ఏవైనా ఫిర్యాదులు ఉన్నాయా చూసుకొని తీసివేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా మొత్తం ఆన్లైన్ విధానంలో ఉండటం వల్ల చిన్న పొరపాటు ఉన్న అవి రాకుండా పోవచ్చునని అతి జాగ్రత్తగా గమనించాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు.

## మామిడి సీజన్కు ఫ్రూట్కవర్స్ సరఫరా చేయాలి

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** జిల్లాలో మామిడి అవగాహన సదస్సులు, ఈ క్రాప్ బుకింగ్ ఈకేవైసీ చేయడంలో ప్రథమ స్థానంలో నిలిచారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని.. రైతులు ఏ విధంగా నష్టపోకుండా తగు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చైర్మన్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ ఎన్ .రాజశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకష్ణలు అధ్యక్షత వహించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ మామిడి పంట జిల్లాలో ఎక్కువగా ఉంటుందని రానున్న మామిడి సీజన్ ను దష్టిలో పెట్టుకొని ఉద్యానవన శాఖ వారు ప్రతి మండలంలోనూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారని త్వరలో మామిడి పిందెలు ఏర్పడే అవకాశం ఉన్నందున కొంత సైజు వచ్చిన తర్వాత మ్యాంగో కవర్లు ఇచ్చినట్లయితే నాణ్యత గల ఉత్పత్తులు పొందే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఈ కవర్లకు సంబంధించి టేబుల్ వెరైటీస్ గా పిలవబడుతున్న మామిడి కి ఇవ్వాలని అంచనాలు తయారు చేస్తున్నారని అన్నారు. దీనికి సంబంధించి ఫిబ్రవరి పైన దిగుబడి అవగాహన ఉంటుందని తెలిపారు.



**IN THE COURT OF THE 2ND ADDL. JUNIOR CIVIL JUDGE, CHITTOOR**
**O.S. No. 1031 OF 2021**

Between
**M.Raja Reddy** ...Plaintiff
And
**C.Venkataramana @Chinnapayya** ...Defendant

**SUMMONS TO DEFENDANT**

To
**G.VENKATARAMANA @ CHINNAPAYYA**
S/o Late G.Chengalrayappa, residing at Chinnapareddipalli Village,Appinapalli Post, Panjani Mandal,Chittoor District

Sir, Please take summons that the above suit filed by the plaintiff against you and the same is stands posted to **15-02-2023** for your apperance. If you do not appear on the said date at **10-30 A.M** before this Hon'ble Court either in person or through an Advocate the matter will be deicded on exparte against you.

**Sd/- K.C.SANKAR REDDY**
**Advocate for Plaintiff**
**Chittoor, Date 18-01-2023**

**IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE, CHITTOOR,AP**
**I.A.No.49 of 2019**
**O.S.No. 340 of 2017**

Between
**City Union Bank Ltd, Chittoor Branch Rep by its Branch Manager** ...Petitioner/Plaintiff
And
**1.M.Kiran Kumar**
**2.Smt M.Kumari**
**3.M.Kishore Kumar** ...Defendants/Respondents

**SUMMONS TO THE RESPONDENT NO. 2**

To (R2)
**Smt. M.Kumari,** W/o Late. M.Thyagarajulu, Door No.24/1433/3,Shankar Lingam Street, Balaji Colony,Chittoor Town and District.

Sir / Madam, Please take summons that the above petition filed by the petitioner/Plaintiff against you and others for restore the above original suit and the above I.A stands posted to 29-01-2023 for your apperance. If you do not appear on **29-01-2023 at 10-30 A.M** before this hon'ble court either in person or through an Advocate the matter will be decided on exparte against you.

**Sd/- K.KRISHNA MURTHY**
**Advocate for Petitioner/Plaintiff**

**చిత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**I.A.No.92 of 2022**
**O.S.No. 176 of 2022**

Between
ఎం.విమల నాథ రెడ్డి ...వాది
And
ఎం.వి.వేణుగోపాల్ రెడ్డి మరి కొందరు ...ప్రతి వాదులు

**3వ,4వ ప్రతివాదులకు నోటీసు**

3) **ఎం.వి.వెంకటేశులు రెడ్డి,W/o** వేణు గోపాల్ రెడ్డి, 18-36-3-138,3వ వీధి,యశోదా నగర్, కె.టి.రోడ్డు,తిరుపతి, ఆంధ్రప్రదేశ్,
4) **ఎం.వి.సురేష్ కుమార్, S/o** వేణు గోపాల్ రెడ్డి, పిల్లారి కుప్పం గ్రామం, గుడిపాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

పై దావాలో పైన తెలిపిన 3,4వ ప్రతి వాదుల నోటీసు కొరకు కేసును పై కోర్టు వారు **06-02-2023** కి వాయిదా వేసి ఉన్నారు. ఆ దినము ఉదయం 10-30 గంటలకు పై ప్రతివాదులు స్వయముగా గాని, అడ్వకేటుగారి ద్వారా గాని హాజరై తమకున్న అక్షేపణలను తెలపుకొనవచ్చును. అట్లు తెలపుకోనిచో కేసు వారి పరోక్షముగా తీర్మానించబడును.

చిత్తూరు 18-01-2023 | ఇట్లు **ఆర్.నాగిరెడ్డి.** అడ్వకేటు,చిత్తూరు

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE-CUM-J.F.C.M., PUTTUR**
**E.P No. 24 /2020**
**O.S.No. 149 /2010**

BETWEEN
P.Eswaraiah(died) and another. **...Decree Holders**
**AND**
K.Govardhan and another. **...Judgment debtors**

**NOTICE TO THE JUDGMENT DEBTOR No. 2**

JDR No.2: K.Damodaram, S/o K.Munirathnam. Residing at Door No.1-85/3, Western Street Karvetinagaram town and Post, Karvetinagaram Mandal Chittoor Dist.

Please take notice that the above case is posted for your appearance on 31/01/2023 before the Principal Junior Civil Judge Court.Puttur at 10-30 A.M. either in person or through an Advocate. If, you arefails to appear on that date the matter will be decided ex parte againstyou in the above case.

**//By order//**
**M.MOHAN RAJU, M.A., LL.B**
**Advocate,**
**New Balaji Colony, Tirupathi.**

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PUTTUR**
**I.A.No. 11/2022**
**I.A. No. 12/2022**
**I.A. No. 13/2022**
**A.S.No. 53/2019**

BETWEEN
Muttukuru Perumallu. **...Appellant**
**AND**
Avuluru Munaiah and others. **...Respandents.**

**NOTICE TO THE RESPONDENTS NO's 8, 10, 11 and 14**

R8. A.Muthamma, W/o Late A.Munaiah.
R10. A.Munirathnam, S/o Late A.Munaiah Technician, Apollo Hospital, Chennai.
R11: A.RameshS/o Late A.MunaiahS.G. Teacher
R14:A.M.Ravi, S/o Late A.Munaiah, S.G.Teacher
All are residing at N.R.Puram H/w Colony, N.R.Puram village & Post, S.R.Puram Mandal, Chittoor Dist.

Please take notice that the above case is posted for your appearance on 02/02/2023 before the Senior Civil Judge Court. Puttur at 10-30 A.M. either in person or through an Advocate. If you are fails to appear on that date the matter will be decided ex-parte against you in the above case.

**//By Order//**
**M.MOHAN RAJU, M.A., LL.B**
**Advocate, New Balaji Colony, Tirupathi.**